## సౌండ్ పొల్యూషన్ చేస్తే చర్యలు : ఏసీపీ

కాశీబుగ్గ/కాజీపేట, ఏప్రిల్ 14 : వరంగల్ నగరంలోని మట్టివాడ, ఇంతేజార్‌గంజ్, మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొందరు యువకులు బైక్‌లపై రేసింగ్ పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బైక్‌ల సైలెన్సర్లు, హారన్స్ మార్చి సౌండ్ పొల్యూషన్ చేయవద్దన్నారు. అలాగే, శనివారం రాత్రి కాజీపేట పరిధిలో పోలీసులు ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు మార్చిన దాదాపు 25 బైక్‌లను సీజ్ చేశారు. ఆదివారం ఉదయం కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వాటి సైలెన్సర్లను తొలగించారు. బైక్ యజమానులకు జరిమానా విధించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. కాజీపేట ఎస్సైలు శివకృష్ణ, నవీన్‌కుమార్, లవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## లండన్ సిటీ ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, ఏప్రిల్ 14 : బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో ఫన్ అండ్ జాయ్ లండన్ సిటీ ఎగ్జిబిషన్‌ను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఇటాలియన్ టైప్ అమ్యూజ్‌మెంట్ పార్క్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా తదితర రాష్ట్రాల కలంకారీ, చేనేత, ఫ్యాన్సీ బ్యాంగిల్స్ సుమారు 100కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మేనేజర్ ఫిరోజ్, కార్పొరేటర్ రావుల కోమల-కిషన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సారంగం, కాంగ్రెస్ నాయకులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

## రైల్వే పెన్షనర్లకు అండగా ఉంటాం

కాజీపేట : రైల్వే విశ్రాంత పెన్షనర్లకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రైల్వే పెన్షనర్ల కార్యాలయంలో దక్షిణ మధ్య రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 41వ పెన్షనర్స్ డే సందర్భంగా ఆదివారం పాకెట్ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాజీపేట అభివృద్ధికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సంగమయ్య, కేవీ రావు, కోశాధికారి ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ రాములు పాల్గొన్నారు.

## వేలేరులో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

వేలేరు, ఏప్రిల్ 14 : వేలేరులో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు. జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

సంగెం, ఏప్రిల్ 14 : వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సంఘ మండల సమావేశం ఆదివారం సంగెంలో జరిగింది. ఈ నెల 26న జరిగే వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, రవీందర్ పాల్గొన్నారు.

## 'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

నర్సంపేట, ఏప్రిల్ 14: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాక ముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత మరిచిపోయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య ధ్వజమెత్తారు. నర్సంపేటలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. నాయకులు హన్మకొండ శ్రీధర్, ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, అనంతగిరి రవి పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

పర్వతగిరి, ఏప్రిల్ 14: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. శనివారం రాత్రి సోమారం క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నారాయణపురం గ్రామానికి చెందిన సన్నిరెడ్డి రాకేశ్ బైక్‌పై ఎండు గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డాడు. కరీంనగర్‌కు చెందిన దమ్మాని నవీన్ వద్ద అతడు గంజాయి తీసుకున్నట్లు తెలిపారు. బ్యాగులోని రూ. 54,750 విలువైన రెండు కిలోల 190 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రాకేశ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు. ఆయన వెంట ఎస్సై జీ వెంకన్న ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాట్లు అమ్మబడును

★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెం. 9701396797.
NTW-323041

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, REHANA SULTANA W/o. AKBAR HUSSAIN MOHAMMED R/o. 14-7-20, CHAR BOULI Warangal TS Changed My Name As REHANA BEGUM, Henceforth Shall be Known As REHANA BEGUM
NT-339455

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రాయపర్తి : రాయపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ధర్మసాగర్ : మండల కేంద్రంలో విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

పరకాల : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నర్సంపేట : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# ఘనంగా అంబేద్కర్ జయంతి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయపర్తిలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ వేర్వేరుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాళులర్పించారు. పట్టణంలో అంబేద్కర్ 10 అడుగుల కాంస్య విగ్రహం నిర్మాణం కోసం గతంలో నిధులు కేటాయించామని, విగ్రహం ఏర్పాటుకు అందరూ కృషి చేయాలని కోరారు. అలాగే, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా పెద్ది సుదర్శన్‌రెడ్డి నల్లబెల్లిలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఖానాపురంలోని ఎస్సీ కాలనీ అంబేద్కర్ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. వరంగల్ కాశీబుగ్గ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ ఆశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధన్నపేటలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ నివాళులర్పించారు. ఇల్లందలో అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు వేడుకల్లో పాల్గొన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, పీఆర్‌వో అయూబ్ అలీ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఈఈ సంజయ్‌కుమార్, బల్దియా జేపీసీ అధ్యక్షుడు గౌరీ శంకర్ పాల్గొన్నారు. హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లోని విగ్రహానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిశోర్ ఝా, జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారపెల్లి సుధీర్‌కుమార్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి నిర్మల తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ పాల్గొని నివాళులర్పించారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, డైరెక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంజీఎం దవాఖాన నుంచి హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన భీమ్ జ్ఞాన విజయ యాత్రలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ధర్మసాగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శాయంపేటలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- ఊరూరా, వాడవాడలా బాబా సాహెబ్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళి
- పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు

### అంబేద్కర్ జయంతిపై మంత్రి సురేఖ చిన్నచూపు

కాశీబుగ్గ : కాశీబుగ్గ చౌరస్తాలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన డాక్టర్ అంబేద్కర్ జయంతిలో మంత్రి కొండా సురేఖ పాల్గొనకపోవడం దళితులపై కాంగ్రెస్ చిన్నచూపునకు నిదర్శనమని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోలెపాక మార్టిన్ లూథర్ ఆరోపించారు. కాశీబుగ్గ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించి మాట్లాడారు.

### కాంగ్రెస్‌లో రెండు వర్గాలు!

ఐనవోలు: మండలకేంద్రంలో అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి వేర్వేరుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలు పాత నాయకులు ఒక వర్గం, పార్టీలో కొత్తగా చేరిన నాయకులు మరో వర్గంగా వచ్చి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి రోజే కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడడంతో కార్యకర్తలు ఏ నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొనాలో తెలియక సతమతమయ్యారు.


కాశీబుగ్గ : డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ : బల్దియా ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్


హనుమకొండ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్

## అంబేద్కర్ పాటల సీడీని ఆవిష్కరించిన కేటీఆర్

హనుమకొండ : తెలంగాణ ఉద్యమకారుడు, కేయూ విద్యార్థి జేపీసీ చైర్మన్ బొల్లికొండ వీరేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రూపొందించిన పాటల సీడీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం హైదరాబాద్‌లోనీ తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు.


హనుమకొండ సబర్బన్ : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

శాయంపేట : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రాయపర్తి : అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

వర్ధన్నపేట : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ : కలెక్టరేట్‌లోని టీఎన్జీవో భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీఎన్జీవోలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భీమదేవరపల్లి, ఏప్రిల్ 14 : మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన బానోత్ రాహుల్(16) ఈ నెల 12వ తేదీన మంగళపల్లి స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. రాహుల్ హుస్నాబాద్ నుంచి ముల్కనూరు మార్గంలో ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ముల్కనూరు నుంచి హుస్నాబాద్ వెళ్లున్న ట్రాక్టర్ డ్రైవర్ డప్పు రవి అకస్మాత్తుగా మంగళపల్లి వైపు తిప్పడంతో రాహుల్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో బైక్ అదుపుతప్పి రాహుల్ ట్రాక్టర్ డబ్బా వెనుకభాగంలో గుద్దుకోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తిపై కేసు

కమలాపూర్, ఏప్రిల్ 14 : మండల కేంద్రానికి చెందిన వెంగళ శ్రీనివాస్‌పై కత్తితో దాడి చేసిన కొత్త కొండ రవిపై కేసు నమోదు చేసినట్లు సీఐ హరికృష్ణ ఆదివారం తెలిపారు. శ్రీనివాస్ ఈ నెల 13న కూరగాయాల మార్కెట్‌కు వెళ్లి పక్కనే ఉన్న బజ్జీల బండి వద్ద ఉండగా పాత పగలు మనుసులో పెట్టుకుని అదే గ్రామానికి చెందిన కొత్తకొండ రవి కొబ్బరి బొండాల కత్తితో వెనుక నుంచి గాయపర్చినట్లు చెప్పారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## అర్ధరాత్రి సీపీ ఆకస్మిక తనిఖీ

రికార్డులు తనిఖీ చేస్తున్న సీపీ

గిర్మాజీపేట, ఏప్రిల్ 14: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం అర్ధరాత్రి ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ ఫిర్యాదుల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. రాత్రి వేళల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది విధులపై ఆరా తీశారు. ఆయన వెంట ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్ ఉన్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు

నెక్కొండ, ఏప్రిల్ 14: మండలంలో నిర్వహిస్తున్న బెల్టు షాపులపై ఆదివారం టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహించి రూ. 46,290 విలువైన మద్యాన్ని సీజ్ చేసినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య**

వర్ధన్నపేట, ఏప్రిల్ 14: ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య హెచ్చరించారు. మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లాలో 186 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించినట్లు చెప్పారు. ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు ప్యాడీ క్లీనర్లతోపాటు టార్పాలిన్లను అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతే కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్‌డీవో ప్రమీలాకుమారి, డీసీవో సంజీవరెడ్డి, ఏడీఏ సురేశ్‌కుమార్, ఏవో రాంనర్సయ్య, ఏపీవో నాగేశ్వర్ పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రాయపర్తి: అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. మండలకేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో రాయపర్తి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. టార్పాలిన్లు, గన్నీ సంచులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, డీటీ కిరణ్‌కుమార్, డీఎస్‌వో సీహెచ్ శివప్రసాద్‌రెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీసీవో సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మైలారం, మొరిపిరాలలోని ప్రభుత్వ పాఠశాలలను అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో వాసంతితో కలిసి సందర్శించారు.

## నర్సంపేటలో రక్తదాన శిబిరం

నర్సంపేట, ఏప్రిల్ 14: పట్టణంలోని జిల్లా దవాఖానలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్, యువ నేతాజీ ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించాయి. సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ పాల్గొని రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

## మహిళకు ఆర్థిక సాయం

గిర్మాజీపేట, ఏప్రిల్ 14: ఎల్కతుర్తి మండలం దండేపల్లికి చెందిన నిరుపేద మహిళ నల్ల పద్మ కొంతకాలంగా గుండె నొప్పితో బాధపడుతుండగా, ఆపరేషన్ కోసం ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు చందా జగదీశ్వర్ ఆదివారం పిన్నవారివీధిలోని వరంగల్ వాసవీ క్లబ్ కార్యాలయంలో రూ. 45 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఏసీపీఎస్ జిల్లా సెక్రటరీ గాదె వాసుదేవ్, కోశాధికారి చిదిరాల నాగరాజు, ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవా అరవింద్‌బాబు, రాష్ట్ర నాయకులు నూతన్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

# 'ఎస్ఆర్ఆర్' అధినేత ఔదార్యం

**చిన్నారికి రూ.2లక్షలతో ఇంటి నిర్మాణం**

రాయపర్తి, ఏప్రిల్ 14 : ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఔదార్యం చూపారు. తల్లిదండ్రులను కోల్పోయిన 11 ఏళ్ల చిన్నారికి గూడు కల్పించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలకేంద్రంలోని ఎస్సీకాలనీకి చెందిన అయిత కొమురమ్మ-యాకయ్య దంపతులకు కూతురు రేణుక(11) ఉంది. పదేళ్ల క్రితం అనారోగ్యంతో యాకయ్య, మూడు నెలల క్రితం తల్లి కొమురమ్మ మరణించింది. దీంతో అనాథగా మారిన రేణుక దీనగాథను తెలుసుకున్న మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.2 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం చేపట్టారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఆ ఇంటిని ప్రారంభించి, బాలికకు కానుకగా అందజేశారు. కార్యక్రమంలో లేతాకుల మధుకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బాబు, నర్సయ్య, సుధాకర్‌రెడ్డి, సంది అమ్మిరెడ్డి, యాకయ్య, అయిత రాజు పాల్గొన్నారు.

రేణుకతో గృహ ప్రవేశం చేయిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

చిన్నారి కోసం నిర్మించిన ఇల్లు

## నేటి ప్రజావాణి రద్దు

ఖిలావరంగల్, ఏప్రిల్ 14: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంటు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. నేడు కలెక్టరేట్‌కు రావొద్దని కోరారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న సదాంత్

గిర్మాజీపేట, ఏప్రిల్ 14: పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలందరం సమష్టిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ పిలుపునిచ్చారు. డివిజన్‌లోని రఘునాథకాలనీలో ఆదివారం 95వ బూత్ కన్వీనర్ రామగిరి మున్నా ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రామగిరి ముకేశ్, ఇజ్జగిరి భీంరాజ్, ముత్యాల మహేందర్, ప్రశాంత్, లింగాల రాజేశ్, మార్త కిరణ్, కొవ్వా